


# నవభూమి

## జిల్లా అనుబంధం

17 ఆగస్టు,2025 శనివారం పేజిలు:7

www.epaper.navabhoomi.in




## అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటన విజయవంతం చేయాలి

### ❑ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. సభాస్థలి నిర్మాణం, వేదిక



రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.



**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ**

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ



కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల కమిటీలకు దిశా నిర్దేశం

### ❑ కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డివిజన్ పరిధిలో వినాయక మండపాల కమిటీ తో శనివారం 1వ పట్టణ పోలీసులు స్టేషన్ లో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ఈ 27న వినాయక చవితి పండగ ఉన్నందున ముందస్తుగా వాడ వాడ లో పెట్టె వినాయకుడి మండపాలను, మండపం పెట్టడనికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, అనుమతులను, మండపాల వద్ద పాటించే నియమ నిబంధాలను కమిటీ వారికీ తెలియచేసారు. రోడ్ ఆక్రమించి మండపాలు పెట్టవద్దని, సౌండ్ ని పూజ సమయం లో మాత్రమే తక్కువ శబ్దం వచ్చే విదంగా చూడాలి. మండపల వద్ద డి జె సౌండ్ సిస్టం గాని మద్యం సేవించడం గాని, ఎటువంటి అల్లర్లు జరిగిన, అవాంఛనీయ సంఘటనలు జరిగిన కమిటీ వారిదే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

2



## టీజీఎండిసి సాక్షిగా ఇసుక రేవుల్లో భారీ దోపిడి

### ❑ ఆన్లైన్ బుకింగ్ ఒకటే కాదు.. ప్రతి లారీపై రూ.6000 దోపిడీ











**మల్లీడి లోకేష్ / మణుగూరు ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ గనులు మైనింగ్ శాఖ గోదావరి పరివాహక ప్రాంతంలో అనుమతులు ఇచ్చిన ఇసుక ర్యాంపుల వద్ద భారీ దోపిడీ జరుగుతుందని లారీ యజమానులు ఆరోపిస్తున్నారు. టీజీఎండిసి సిబ్బంది సాక్షిగా ఆన్లైన్ పేమెంట్ తో సంబంధం లేకుండా సుమారు 6000 రూపాయలు వివిధ రూపాల్లో వసూలు చేసుకుంటూ రేసింగ్ కాంట్రాక్టర్లు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ రోజువారీగా లక్షల రూపాయలు జేబులో వేసుకుంటున్నారని తెలుస్తోంది. లారీ పాసింగ్ పరిమాణంతో సంబంధం లేకుండా ఒకో లారీ ఇసుక లోడ్ చేసినందుకు రూ.2200 వసూలు చేస్తున్న రేసింగ్ కాంట్రాక్టర్లు వారి ఆధ్వర్యంలోనే ఇసుక ర్యాంపు వద్ద ఏర్పాటు చేసిన వేయింగ్ బ్రిడ్జిల వద్ద ఒక్కో లారీకి 2500 రూపాయలు దండుకుంటున్నారు. వాస్తవానికి గనులు మైనింగ్ శాఖ లోడింగ్ ఖర్చులు కలుపుకొని ఆన్లైన్ ద్వారా ఇసుక బుకింగ్ జారీ చేస్తుంది. ఈ బిల్లుతో సంబంధం లేకుండా రాంప్ వద్దకు వచ్చిన ప్రతి లారీ నుంచి రేసింగ్ కాంట్రాక్టర్ లోడింగ్ పేరుతో అదనంగా మరో 2200 రూపాయలు వసూలు చేయటం నిబంధనలకు విరుద్ధం. ప్రభుత్వ ఖాతాకు సంబంధం లేకుండా జరుగుతున్న ఈ అడ్డదారి దోపిడీకి సాక్షాత్తు సంబంధిత మైనింగ్ శాఖ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షణ చేయటం విడ్డూరంగా ఉంది. ఇదొక్కటే కాకుండా ర్యాంపుల వద్ద వేయింగ్ బ్రిడ్జిలు కూడా పోటాపోటీగా వసూలు చేస్తూ లారీలపై ఖాటా పేరుతో రవాణా భారం మోపుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు కాగా అదనంగా ఇసుక లారీలకు పట్టా కట్టే పేరుతో వెయ్యి రూపాయలు, టీజీఎండిసి జారీచేసిన ఆన్లైన్ బుకింగ్ రసీదు తోసంబంధం లేకుండా ర్యాంపుకు చేరిన ప్రతి లారీ వద్ద నుంచి సీరియల్ నెంబర్ ఇస్తామంటూ మరో వంద రూపాయలు దారిదోపిడి దొంగల్ల రేసింగ్ కాంట్రాక్టర్లు వసూలు చేయటం లారీ ఓనర్లు, డ్రైవర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండలం చినరావి గూడెం రాంప్ వద్ద మునిసిపాలిటీలో పరిధిలో నడుస్తున్న ర్యాంపు పేరిట కొత్తగా చినరావి గూడెం గ్రామపంచాయతీ అంటూ బహిరంగంగా రసీదు జారీ చేసి 100 రూపాయలు వసూలు చేయటంపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోగ పోగా దానికి ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మైనింగ్ సిబ్బంది సహకరించటం దారుణంగా పేర్కొనవచ్చు. మణుగూరు మునిసిపాలిటీలో కేవలం ఓ గ్రామంగా మాత్రమే గుర్తింపు ఉన్న చిన రాయగూడెం గ్రామపంచాయతీగా ఎప్పుడు విడిపోయిందో అధికారులే తేల్చి చెప్పాల్సి ఉంది. మండల పరిధిలోని మరో ఇసుక రిచ్ వద్ద దారుణంగా సీరియల్ పేరుతో రూ.500 వసూలు చేయడం మైనింగ్ గనుల శాఖ ఆధ్వర్యంలో రేసింగ్ కాంట్రాక్టర్లు లారీలపై దోపిడీ చేస్తున్న తీరును తేట తెల్లం చేస్తున్నాయి. ఈ రీతిన ర్యాంపుల వద్ద రేసింగ్ కాంట్రాక్టర్లు భారీ దోపిడీకి పాల్పడుతున్నప్పటికీ అనుబంధ ప్రభుత్వ శాఖల ఏవి అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రేసింగ్ కాంట్రాక్టర్ గా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున సేవ చేసి బిల్లులు రాక అగచాట్లు పడుతున్నామంటూ గొంతేత్తుతున్న ఇసుకరీచ్ రేసింగ్ కాంట్రాక్టర్లు ఈ విధంగా రాంపుల వద్ద పాల్పడుతున్న దోపిడీపై అధికారులు ఎవరూ నోరు మెదపకపోవడం వారు చేస్తున్న దందాలు అడ్డుకోపోవటం పై లారీ యజమానులు మండిపడుతున్నారు. టీజీఎండిసి ఇప్పటికైనా రాంపుల నిర్వహణ వద్ద పటిష్టమైన సీసీ కెమెరాలు నిఘా ఏర్పాటు చేసి దోపిడికి పాల్పడుతున్న సిబ్బందిని కాంట్రాక్టర్లను గుర్తించాలని పలువురు కోరుచున్నారు

# మున్నేరు ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన సిపి

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం





**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్ట్ 16:** మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కాల్వవొడ్డు మున్నేరు ప్రాంతాలలో పర్యటిచారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్, తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అదేశించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల వలన వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్న దృశ్య పరిసర ప్రాంతాలలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చెరువులు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలెవరు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని అన్నారు. చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు.

# సున్నం మహేష్‌ను అభినందించిన కలెక్టర్ అనుదీప్



**జూలురుపాడు, ఆగస్ట్ 16 (నవభూమి ప్రతి నిధి)** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలలో మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన కార్పెంటర్ సున్నం పిచ్చాచారి కుమారుడు సున్నం మహేష్ ఇంటర్ విద్యలో తను చూపిన అత్యుత్తమ ప్రతిభ గాను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ శుక్రవారం ప్రశంసా పత్రంతో పాటు నగదు ప్రోత్సాహకం అందించి అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన సున్నం మహేష్ చిన్న నాటి నుంచి పట్టుదలతో చదివి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ చదువులో రాణిస్తున్నారు. పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందారు. అనంతరం ఏనుకూరు గురుకుల కళాశాలలో ఇంటర్ మీడియట్ చదివి 995 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొంది ఉత్తమ ప్రతిభ కనపచినందుకు నగదు ప్రోత్సాహం లభించింది. సత్కారంపొందిన మహేశ్ ను పలువురు అభినందించి ప్రశంసించారు.ఇంతగా చదువులో రాణిస్తున్నా సెలవులలో తన తండ్రికి పనిలో చేదోడుగా ఉంటూ పనిచేయటం ఆయన ప్రత్యేకత భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నవభూమి ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుతోంది

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

■ పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్




**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 16:** పాలేరు డివిజన్ లో అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో మండలంలోని ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులతో విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల నాయకులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని, చాలా గ్రామాల్లో అనర్హులకు, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్ళు కేటాయించారని, అర్హులకు ఇళ్ళు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రి పొంగులేటి జోక్యం చేసుకొని అర్హులకే ఇందిరమ్మ ఇళు ్ళ, ఇతరత్రా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాలేరు నియోజకవర్గంలో రేషన్ కార్డులు, పెన్షన్లు స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుదిమళ్ళ, తెల్దారుపల్లి, పొన్నెకల్లు, పోలేపల్లి, ఎం.వెంకటాయపాలెం తదితర గ్రామాల్లో సైడ్ డ్రైన్లు, వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...రూరల్ మండలంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన జలగంనగర్ లోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, మండల నాయకుల పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, తోట పెద్ద వెంకటరెడ్డి, వడ్లమూడి నాగేశ్వరరావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, చావా నాగేశ్వరరావు,పొన్నం వెంకటరమణ, పెండ్యాల నాగేశ్వరరావు, దొడ్డ వెంకటప్పయ్య,ఏపూరి వర కుమార్, చామకూరి రవీందర్, నంబూరి నారాయణరావు,రేగళ్ల రాములు, మందడి కృష్ణారెడ్డి, మడిపల్లి వెంకన్న,కొండం కరుణాకర్, జక్కంపూడి కృష్ణ, ధనియాకుల రామయ్య, దండగల రాంబాబు, దుండిగల నాగయ్య, ఏర్పుల శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటరావు, ఉపేందర్, మల్లెబోయిన రాజశేఖర్, నాగయ్య కొప్పుల ఉపేందర్, కార్తీక్, గోగుల నాగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల కమిటీలకు దిశా నిర్దేశం





**(1 వ పేజీ తరువాయి)** వారిపై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. వినాయకుడి ఊరేగింపు లో మద్యం సేవించి డి జె సౌండ్ బాక్స్ లతో నృత్యాలు చేస్తూ ట్రాఫిక్ నియమ నిభందనాలు పాటించక పోయిన కమిటీ బాధ్యత వహించాలి. మండపాల వద్ద ఎవరో ఒకరు ఉండాలి ఫైర్ ఆక్సిడెంట్స్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. భక్తి శ్రద్దలతో నవరాత్రులు జరుపకోవాలి. ముందస్తుగా ఏ రోజు నిమజ్జనం చేస్తారో తెలియజేయాలి. దాని వాళ్ళ నిమజ్జనం ప్రాంతం లో సరైన బందోబస్త్ నిర్వహించడం జరుగుతుంది. ఏదేని గొడవ జరిగే అవకాశం ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని. గొడవలు జరగకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. నిమజ్జనం రోజున క్రాకర్స్‌ని ఉపయోగించారాదని,దాని వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అలా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ , చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రమణారెడ్డి, ఎస్సై రవి, ఎస్ ఐ రాకేష్,ఎస్ ఐ విజయ, ఎస్ ఐ బేగ్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో ఒంటరి పోరాటం: సిపిఐ(ఎం)



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు16:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య అన్నారు.ఎరుపాలెం మండల పరిధిలోని ములుగుమాడు గ్రామ%శీ%లో కామ్రేడ్ జార్జి టెన్నీషన్ గృహం నందు గామాసు జోగయ్య అధ్యక్షతన ముఖ్యకార్యకర్తలసమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దివ్వెల వీరయ్య మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ ఒంటరిగానే పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందని ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదలచేసినా పార్టీ అభ్యర్థులను సిద్ధం చేసుకుని ఉన్నా మని తెలిపారు.ఎన్నికలలోతమతో కలిసి వచ్చేవారు ఎవరైనా ఉంటే అప్పుడు ఆలోచిస్తామని అన్నారు.శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించిందని హామీలు నెరవేర్చ లేక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలపడిందని ఆరు గ్యారెంటీల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.ఒకటి రెండు హామీలను అమలుపరిచినా అవి పూర్తి స్థాయిలోప్రజలకుఅందటంలేదని అన్నా రు.తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వ్యవ సాయ అధికారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనావేసి నష్టపరిహారాన్నిచెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షాల వలన ఇల్లు పడిపోయి దిక్కులేని నిరుపేదలకు, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అర్హులైన నిరుపేదలను దగా చేసిందని విమర్శించారు.గ్రామాలలో అనేక ప్రజాసమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటిని గుర్తించి పరిష్కారం కొరకు పార్టీ నాయకులు కార్యకర్తలు పోరాటాలు నిర్వహించాలని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక ఎన్నికలలో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్రావు,గొల్లపూడి కోటేశ్వరరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు, నల్లమోతు హనుమంతరావు,సగుర్తి, సంజీవరావు,షేక్ నాగుల్ మీర,మేడగాని తిరుపతిరావు,గోధుమ వెంకటేశ్వరరావు, షేక్ లాల,నాగులవంచ వెంకట్రామయ్య, కన్నెబోయిన శ్రీనివాసరావు,మందడపు ప్రభాకర్,గొబ్బూరి కృష్ణంరాజు,గౌర్రాజు రాములు,వేముల వెంకటేశ్వరరావు, తాళ్లూరి వెంకటనారాయణ,షేక్ గాలిబ్, దివ్వల వీరాంజనేయులు పాల్గొన్నారు

# ముస్లిం విద్యార్థులు బీఈడీ కౌన్సిలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర మైనార్టీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా



**హైదరాబాద్ ఆగస్టు 16 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** ఈ ఏడాది జరిగిన బి.ఈడి 2025 ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైన ముస్లిం మైనార్టీ విద్యార్థులు ముస్లిం మైనారిటీ కాలేజీలలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రత్యేక కౌన్సిలింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన ముస్లిం విద్యార్థులు ఈ ఏడాది జరిగిన ఎడ్ సెట్ ర్యాంకు కార్డు, ఇంటర్, డిగ్రీ, 10వ తరగతి మెమోలు, 9 నుండి డిగ్రీ వరకు చదివిన స్టడీ సర్టిఫికెట్లు, టీసి, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ తో పాటు తొమ్మిది సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకుని బషీర్ బాగ్ నందు గల ముస్లిం యూనివర్సిటీ, ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ నందు జరిగే కౌన్సిలింగ్ కు హజరుకావాలన్నారు. ఈనెల 19న ఫిజికల్ సైన్స్ మ్యాథమెటిక్స్, ఓరియంటల్ లాంగ్వేజ్ విద్యార్థులకు, 20వ తేదీన సోషల్ స్టడీస్ విద్యార్థులకు, 21వ తేదీన బయోలాజికల్ సైన్స్ విద్యార్థులకు కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. ఇతర వివరాల కొరకు %u+జుఽ ఎివ్ 2025 ౼జు-ాజౌ-శ్రీశ్రీ% కన్వీనర్ జుబేర్ నంబర్ 9700375315, 8520860785 లలో సంప్రదించాలన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు







**అన్నపురెడ్డిపల్లి ఆగష్టు16 నవభూమి:** మండలం శ్రీ కృష్టాష్టమి జయంతి ఉత్సవాలు ఊరువాడ ఉదయం నుంచి అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించి గ్రామాలలో యువత స్వామిని ఊరేగింపు కార్యక్రమం ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు

# నవోదయ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ భరోసా

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 16:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసులు పలు సమస్యలు, అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం సమర్పించారు. శనివారం వివేకానంద నగర్‌లోని ఆయన కార్యాలయంలో గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వాసులు మాట్లాడుతూ...కాలనీలో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన రహదారి పునరుద్ధరణతో పాటు అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిచేయాలని కోరారు. కాలనీ వాసుల అభ్యర్థనపై స్పందించిన గాంధీ మాట్లాడుతూ...త్వరలోనే నవోదయ కాలనీలో పర్యటిస్తానన్నారు.

# పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుక

- హాజరైన టిపిసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు
- గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్

**పాల్వంచ రూరల్ ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణుడి విగ్రహ ప్రతిమకు పూజలు చేశారు. మహిళలు యువకులు ఉత్సాహంగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర యువజన సెక్రటరీ వల్లపు యాకయ్య యాదవ్, జిల్లా సెక్రటరీ కుక్కల సాంబయ్య, మారుతి శ్రీనివాస్, ఆమడగాని జయ ప్రకాష్, బొబ్బల వెంకట్, అనుదిప్ యాదవ్ ఆర్గనైజర్, జల్లారాపు చందు, చంటి యాదవ మండల ప్రెసిడెంట్ మార్గం అంకయ్య యాదవ్, మండల యూత్ అధ్యక్షులు ఇట్టేబోయిన రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు మన్నెం రాంబాబు, ఎర్రగడ్డ ప్రభాకర్, పసల రాంబాబు, మారుతి నవీన్, పెరుగు ప్రశాంత్, పోతురాజు పవన్, చీమల కుమారస్వామి, రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, భరత్ రాజ్, ఎర్రగడ్డ కృష్ణం రాజు, సోమబోయిన రమేష్, గుండాల నాగరాజు, దాసరి రమేష్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, గుండాల వెంకట నారాయణ, మార్గం పవన్ కుమార్, పెరుగు యస్వంత్, చల్లా లింగయ్య, ముంతా బుచ్చయ్య, దర్గయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు











# ఉపాధి హామీ కార్యాలయంలో చెలరేగిన మంటలు

- 2006 నుండి 2024 వరకు ఫైళ్లు మొత్తం దగ్ధం
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేక ఎవరైనా కావాలని చేశారా?
- పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది



**ఏన్కూరు, నవభూమి, ఆగస్టు 16:** ఏన్కూర్ లోని ఉపాధి హామీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఒకేసారి మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట లేక ఎవరైనా కావాలని చేశారా అనేది తేలాల్సి ఉంది. కార్యాలయానికి సెలవు కావడంతో సిబ్బంది ఎవరు లేరు. దీంతో కార్యాలయం నుండి ఒకేసారి మంటలతో పొగ రావడంతో పక్కనే ఉన్న స్థానికులు స్పందించి వెంటనే మంటలు ఆర్పడానికి ప్రయత్నించినప్పటికీ వీలుపడలేదు. దీంతో వారు స్థానిక అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే ఎస్ఐ రఫీ స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి వైరా ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చి వెంటనే మంటలు ఆరిపారు. అయినప్పటికీ అప్పటికే ఫైల్లు మొత్తం దగ్ధమైనట్టు తెలిసింది. 2006 నుండి 2024 వరకు ఉన్న ఫైళ్లు, ఫర్నిచర్ మొత్తం దగ్ధమైనట్లు అధికారులు తెలిపారు. కృష్ణాష్టమి సందర్భంగా కార్యాలయానికి సెలవు కావడం, తాళాలు వేసి ఉండడం, సిబ్బంది ఎవరు లేకపోవడంతో జరగాల్సిన ప్రమాదం అంతా జరిగిపోయింది. దీనికి పక్కనే అనుబంధంగా ఐకెపి కార్యాలయం కూడా ఉంది. ఈ రెండు కార్యాలయాలు అనుబంధంగా ఒకటే విద్యుత్ మీటర్ ఉంది. ఇంకా కొంచెం ఆలస్యం జరిగితే ఐకెపి కార్యాలయంలో కూడా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు ఫైర్ సిబ్బంది స్పందించడంతో చాలావరకు నష్టాన్ని ఆపగలిగారు. ఇది ఇలా ఉండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగితే మీటర్లో మంటలు రావడం సర్క్యూట్ అంతా కాలిపోయి వేరే రూమ్ కి మంటలు రావడం జరిగేది. కానీ ఒకే గదిలో మంటలు వచ్చి ఫైళ్లు మొత్తం దగ్ధం కావడంతో అక్కడ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో రెండు ముఖ్యమైన శాఖలు ఉపాధి హామీ కార్యాలయం, ఐకెపి కార్యాలయం ఒకే భవనంలో విధులు నిర్వహించడం ఎన్నో లక్షల రూపాయల ఆర్థిక లావాదేవీలు అక్కడ జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు సీసీ కెమెరాలు లేకపోవడం శోచనీయం. ఏది ఏమైనా అక్కడ జరిగింది ప్రమాదమా లేక ఎవరైనా కావాలని చేశారా విచారణలో తేలాల్సి ఉంది.



# మున్నేరు వరద నేపథ్యంలో...
# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి
- ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
- అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌లో 1077,9063211298టోల్‌ఫ్రీ నెంబర్
- ఖమ్మం నగరం, రూరల్ మండలం పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు16:** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమర్జన ఘూట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహాకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు15 అడుగుల మేర ప్రవహిస్తోందని, మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.

రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్డిల పైకి ప్రజలు



అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు.


ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం రూరల్, అర్బన్ తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.













## పెళ్లి కుమార్తె అనూషను ఆశీర్వదించిన భాగం హేమంతరావు



**చింతకాని, నవభూమి, ఆగస్టు 16:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన పెరిక సంఘం గ్రామ అధ్యక్షులు మండే వెంకటేశ్వర్లు – నిర్మల దంపతుల కుమార్తె పెండ్లి కూతురు అనుషను శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివి రాణించాలని అప్పుడే తల్లిదండ్రులకు ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివిన అనూష చదువులో రాణించి ఉన్నత ఉద్యోగం చేయడం సంతోషకరమన్నారు. ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించిన మండే వెంకటేశ్వర్లు దంపతులను అభినందించారు6. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సిపిఐ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, మండల నాయకులు పావులూరి మల్లికార్జున్, మార్గం శ్రీను ,మండే లింగయ్య, మండే కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, అలవాల జనార్దన్ రావు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మున్నేరు, పాలేరు రిజర్వాయర్ ప్రాంతాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ





**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్ట్16:** ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.

# 24న వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవం

■ బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ




**ఖమ్మం, నవభూమి ఆగష్టు 16:** ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్‌లో వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో వురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. 'మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు. భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారం ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సము ద్రమ్మ - పురుషోత్తం పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేస్తున్నామని సునంద తెలిపారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని 2019లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీ నర్సమ్మకి, 2020లో ప్రముఖ సాహితీ వేత్త, ఆంగ్ల అధ్యాపకులు కీ.శే పొత్తూరి వేంకట సుబ్బారావుకు, 2021లో ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్‌కి, 2022 లో ప్రముఖ కవయిత్రి, తెలంగాణ గజల్ రచయిత్రి కీ.శే భైరి ఇందిరకి, 2023లో ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు, 2024లో ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశామని తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు, వురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీలు అంతర్జాతీయ స్థాయిలో వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు పొందిన ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన మైలంటని మహాలక్ష్మీ కథ, 4 వేల నగదు పొందిన ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన ఇంధనం కథ గెలుచుకుందన్నారు. 3వేల నగదు పొందిన తృతీయ బహుమతిని జివి హేమలత(గుంటూరు) రాసిన గ్రహణం కథ గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రిపగడ శ్రీనివాసరావు(ఖమ్మం), పెమ్మరాజు విజయరామచంద్ర (హైదరాబాద్), ఎస్బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన కథలు గెలుచుకున్నాయన్నారు. వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతిని చిందం రమేష్(జగిత్యాల) రాసిన కవిత, 3 వేల నగదు ద్వితీయ బహుమతిని పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) రాసిన సాగనీ పయనం కవిత, 2 వేల నగదు తృతీయ బహుమతిని అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) రాసిన జూమ్ చెయ్ కవిత గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల పొందే కన్సోలేషన్ బహుమతులను శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), కటుకోజ్వల రమేష్(ఖమ్మం), మామిడిశెటిట శ్రీనివాసరావు (పశ్చిమగోదావరి) రాసిన కవితలు గెలుచుకున్నాయన్నారు. బాలసాహిత్య సేవ 'నాకిష్టమైన బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందచేస్తున్నామని' సునంద తెలిపారు. ఇప్పటికే బాలల కోసం అనేక రచనలు చేశాను. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు బోల్లోజు అయోధ్య చారి



**టేకులపల్లి ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లిలోని సిపిఐ కార్యాలయంలో శనివారం మండల కార్యవర్గ సమావేశం ఎజ్జు భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ మాట్లాడుతూ, అయోధ్యకు సిపిఐ టేకులపల్లి మండల పార్టీ నుంచి ఘన నివాళి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి ఆగస్టు 6న యాక్సిడెంట్లో సూర్యాపేటలో మరణించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయ సాధన కోసం ఐక్యమత్యంతో పార్టీని ముందుకు నడిపించాలని తెలిపారు. ఈనెల 17 ఆదివారం నాడు మణుగూరులోని కిన్నెర కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు సంతాప సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రజా సంఘాలు, సానుభూతిపరులు, అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు. పార్టీ నిర్మాణంలో ఒకరైన అయోధ్య ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు, భాస్కర్ గుగులోతు, శ్రీను, బానోతు వీరన్న, తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్, సతీష్, గుగులోతు సోనీ పాల్గొన్నారు

## నిండు గోదావరిలా ప్రవహిస్తున్న కట్టలేరు



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు16 :** గత రెండు మూడు రోజులుగాకురుస్తున్న భారీ వర్షాలకుమండలంలోనికట్టలేరునదికి పెద్ద ఎత్తునవరదరావడంతో నిండు గోదావరిలా ప్రవహిస్తుంది.కట్టలేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 2500ఎకరాల వరిసాగుకు నీరు అందుతుంది. మండలపరిధిలోని రామన్న పాలెం, ఇనగాలి ,మొలుగుమాడు,శకనీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు, పెగళ్లపాడు, పెద్ద గోపవరం, ఎర్రు పాలెం, బనిగండ్ల పాడు, చొప్పకట్ల పాలెం,రాజుల దేవరపాడు, మామునూరు భీమవరం,అయ్యవారి గూడెం తదితర గ్రామాలకు చెందిన మాగాణి భూములకు కట్టలేరు ద్వారా సాగనీరు అందుతుంది.గత సంవత్సరం కట్టలేరులో నీళ్లు లేక చాలా గ్రామాల్లో వరి పంట ఎండిపోయింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మండలానికి పై ఎత్తునఉన్న కృష్ణాజిల్లాలోకురుస్తున్నభారీ వర్షాలకుకట్టలేరు నిండిపొంగి ప్రవహిస్తుంది. దీంతో ఆయకట్టురైతులు ఈసంవత్సరం తమవరి పొలాలకు నీటి ఎద్దడి ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా చాలా గ్రామాల్లో భారీవర్షాలకు వరినాట్లు వేసినభూములునీటిలో మునిగిపోయాయి. మెట్టపంటలైనప్రత్తి, మొక్కజొన్న పంటలు నీటిలో ఉన్నాయి. వర్షాలుతగ్గక పోతే పంట నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## ఏనుగు జంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పట్నం మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 16 -** ఇటీవల పిసిసి పునర్వ్యవస్థీకరణలో భాగంగా అందులో చోటు దక్కించుకున్న రంగారెడ్డి జిల్లా సీనియర్‌కాంగ్రెస్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి ఏనుగు జంగారెడ్డికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

# యూరియా ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలి

■ యూరియా కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

■ ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఎలాంటి పేచీలు లేకుండా చెల్లించాలి

■ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి ఆగస్టు 16 నవభూమి:** రైతులకు ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా రైతాంగానికి అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రములో సిపిఎం పార్టీ కార్యాలయంలో పోడియం వెంకటేశ్వర్లు అధ్యక్షతనలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూరియా కోసం రైతులు సొసైటీల బ్యాంకు ల వద్ద పడిగాపులు కాస్తున్నారని యూరియా నిబంధనలు మేరకు రెండు యూరియా బస్తాలు అందించడం జరుగుతుందని ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గ్రామ గ్రామన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులకు సాగు పంటల పై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించడంలో జాప్యం జరగకుండా సకాలంలో లబ్దిదారుల అకౌంట్ లో తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజలు సీజనల్ వ్యాధులకు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పనులు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామలలో మురికి కాలువలు, గుంటలో నీళ్ళు నిల్వ లేకుండా దోమలు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, గౌరి నాగేశ్వరరావు, నిమ్మల మధు, కుంజా రాంమూర్తి, సోయం కృష్ణ, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య, బుగ్గ వెంకట నర్సమ్మ, కోండ్రు రాఘవయ్య,కాంపాసాటి వెంకటేశ్వర్లు, కోర్సా వెంకటేశ్వర్లు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి గండి పడింది





**గుండాల ఆగస్టు 16 నవభూమి:** దుబ్బగూడెం – గుండాల మధ్యలో రహదారి చాలా ప్రమాదకరంగా ఉంది. రోడ్డుకి ఇరువైపులా గండి పడి ఉంది. తక్షణమే రోడ్డు భవనాల శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనియెడల గుండాల – హన్మకొండ బస్సుకి అంతరాయం కలిగే అవకాశం ఉంది. ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతుల పూజలు





**పాల్వంచ టౌన్ ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి)లో శనివారం కొత్వాల సతీమణి విమలాదేవి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చింత నాగరాజు, పులి సత్యనారాయణ, జగన్నాథం అజిత్, చింతలచెరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న ఏసీపీకి హెచ్ఏఎల్ యూనియన్ సన్మానం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,.ఆగస్టు 16:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బాలానగర్ ఏసీపీ పింగలి నరేష్‌రెడ్డి కృషి, సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ ను ప్రకటించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ కోటలో జరిగిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని హెచ్ఏఎల్ గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కర్కనాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం యూనియన్ నాయకులు ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి జాతీయ స్థాయి గౌరవం అందుకోవడం ఆనందకరమన్నారు. అదే సమయంలో నా బాధ్యతలు మరింత పెరిగాయని తెలిపారు. ఎస్ఐగా ప్రారంభించి ఏసీపీ స్థాయికి వచ్చేవరకు ఎన్నో ప్రాంతాల్లో పనిచేసానన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలను నిర్మూలించాలి

- యువత భవిష్యత్తును కాపాడాలి
- పివైఎల్ జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య
- పివైఎల్ మండల అధ్యక్షులు వూకే శ్రవణ్
- గుండాల మండల కేంద్రంలో పివైఎల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ








**గుండాల ఆగస్టు 16 నవభూమి:** యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.యువత జీవితాలను నాశనం చేస్తున్న చెడు వ్యసనాలు డ్రగ్స్,గంజాయి, బెట్టింగ్ వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడా లని పి వై యల్ గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గుండాల మండల పోలీస్ శాఖ ఎస్సై సైద్ రాపూఫ్ కు గంజాయి డ్రగ్స్ తొ కూడిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య పి వై ఎల్ మండల అధ్యక్షులు వుకే శ్రవణ్ లు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలించి యువత భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ గుండాల లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం నుండి గుండాల సెంటర్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుండాల మండలం జవాది సెంటర్ వద్ద మత్తు పదార్థాలపై సెమినార్ నిర్వహించారు. జెండాను ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన మాస్ లైన్ మండల నాయకులు కోడూరి జగన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వలనే యువత పక్కదారులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉందన్నారు. చెడు వ్యసనాలకు డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారన్నారు, గ్రామాలలో పట్నాలలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల పుడుతున్న బెల్టు షాపులు ప్రభుత్వం అధికార యంత్రాంగం ఏమి చేస్తుందని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో బెల్ట్ షాపులను లేకుంటా చేస్తానని అన్నదని గుర్తు చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, చెడు వ్యసనాలను బెట్టింగ్ యాప్స్ ను బెల్టు షాపులను నిర్మూలించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పి వై ఎల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల నాయకులు ధారావత్ మోహన్, కొమరం సమ్మయ్య, పూణేం కృష్ణ, కుంజ నరేష్, వాగబోయిన మోహన్ రావు, పూనెం ప్రభాకర్, గోగ్గెల వసంతరావు, పూనెం సుధాకర్, పూనం అలివేందర్, పూనెం సతీష్, సునావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌తో జరిగే ప్రమాదాలు నివారించండి

- వినియోగదారులు ఈ- కేవైసీఈ చేయించుకోవాలి
- హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ






**పాల్వంచ టౌన్ ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు ప్రతి హెచ్ పి గ్యాస్ వినియోగదారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు పొందుటకు తప్పనిసరిగా ఈ- కేవైసీఈ చేయించుకోవాలని హెచ్.పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు హెచ్.పి గ్యాస్ వినియోగదారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పొందటానికి తప్పనిసరిగా ఈ- కేవైసీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. హెచ్ పి గ్యాస్ కార్యాలయం నుండి వచ్చు డెలివరీ బాయ్ మీ ఇంటి వద్దనే ఈ- కేవైసీ చేసి గ్యాస్ పైప్ తీసుకుని 2021 సంవత్సరానికి ముందు గ్యాస్ కలెక్షన్ తీసుకున్నవారికి 5 సంవత్సరాలు దాటిన వారికి అందరికీ రూ 190 రూపాయలు తీసుకొని పైపు బదిలాయించి మీ గ్యాస్ నెంబర్ కు హెచ్ పి గ్యాస్ ప్యాకేజీ లో పైపు తేదీని అప్డేట్ చేపడుతుందన్నారు. వినియోగదారుడు కారణం చేతైనా ఇంటికి మా కార్యాలయం నుండి మెకానిక్ మాండేటరీ తనిఖీ చేయడానికి వచ్చి మీ వంట గదిలో ఏమి ఉండాలని, ఏమి ఉండకూడదని, గాలి వెలుతురు సరిగ్గా ఉందో లేదో వినియోగదారుడు వాడుతున్న రెగ్యులేటర్, సురక్ష పై, గ్యాస్ పొయ్యి ( స్టవ్ బాగుందాలేదా) మీరు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒకవేళ పైపు వినియోగానికి పనికిరాకుండా ఉన్న దానిని వినియోగ కాల పరిమితి అయిపోయిన దానిని బదిలాయించి కొత్త సురక్ష పైప్ బిగించుకోవాలన్నారు. ఈ విధంగా తనిఖీ చేసినందుకు రూ.236 రూపాయలు, సురక్ష పైప్ కొత్తది బిగించినటానికి రూ.190 రూపాయలు చెల్లించాలని హెచ్.పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఇంటిలో అనుకోకుండా గ్యాస్ లీకేజీ వలన ఏమైనా ప్రమాదాలు జరిగిన యడల కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థ హెచ్ పి సి ఎల్ నిబంధనల ప్రకారం వినియోగదారుడుకు జరిగిన నష్టాన్ని ఇన్సూరెన్స్ ద్వారా లబ్ది చేకుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పొందాలన్నారు. ఈ- కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ పి సి ఎల్ అధికారులు సూచించారు. లేనిచో మీకు గ్యాస్ సరఫరాకు ఆటంకం, అనుకోలేని ప్రమాదం ఏవైనా జరిగిన హెచ్.పీ గ్యాస్, పౌర సరఫరాల సంస్థ ఇటువంటి బాధ్యత వహించదన్నారు.

# మండలంలో భారీ వర్షం

**పొంగిన వాగులు నిండిన చెరువులు**

**పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం**

**ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్న ఎస్ఐ రఫీ**



**ఏనుకూరు,నవభూమి, ఆగస్టు 16 :** గత నాలుగు రోజులుగా తుఫాన్ ప్రభావంగా మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మండలానికి అనుబంధంగా ఉన్న వాగులన్నీ పొంగి ప్రవహించాయి. చెరువులు సైతం నుండి అలుగులు పారాయి. పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో వాగుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్ఐ రఫీ తన సిబ్బందితో కలిసి వెళ్లి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా జన్నారం సమీపంలోని నిమ్మ వాగు పొంగి ప్రవహించడంతో ఏనుకూరు నుండి నుండి జన్నారం మీదుగా ఖమ్మం వైపు వెళ్లే వాహనాలకు, ప్రజలకు పూర్తిస్థాయిలో అంతరాయం కలిగింది. దీంతోపాటు మండలంలోని రేపల్లెవాడ, నాచారం మధ్యలో గల వాగు, నాచారం, గంగుల నాచారం మధ్యలో గల వాగులన్ని పొంగి ప్రవహించడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఏనుకూరు తూతక లింగన్నపేట చెరువులు నిండి అలుగులు ప్రవహించాయి. జన్నారం సమీపంలో గల వాగును ఎస్ఐ రఫీ సందర్శించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాగు వద్ద అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రయాణికులు జాలర్లు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణ గోపిక వేషాధారణలతో అలరించిన చిన్నారులు**

**ఖమ్మం నవభూమి ఆగస్టు 16:** కృష్ణాష్టమి పురస్కరించుకొని శనివారం నగరంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపిక కృష్ణ వేషధారణలతో చిన్నారులు ఆడపాటలతో అలరించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కృష్ణుని దేవాలయాల్లో ఉదయాన్నే విశిష్ట పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టి కొట్టే ఉత్సాహభరిత కార్యక్రమంలో పురుషులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణాష్టమి విశిష్టతను చాటి చెప్పారు











# ఘనంగా వెంకటేశ్వరునికి సర్వాంగాభిషేకం







**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు16 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి,అమ్మవార్లు శనివారం ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శన మిచ్చారు. ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీని వాసశర్మ,అర్చకులు రాజీవ్ శర్మల ఆధ్వ ర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.శ్రావణ మాసం,శ్రీ కృష్ణా ష్టమి సందర్భంగా ఆలయానికి భక్తులు వేలాదిగా వచ్చి స్వామివారిని దర్శించు కున్నారు.స్వామివారికి,అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగాప్రధాన అర్చకు లు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కంకణాల ధారణ, మాంగల్య ధారణ, తలంబ్రాల వేడుక, కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి, అమ్మవారి ఆలయాలతో పాటుగా వినాయకుని, ఆంజనేయస్వామి, శివాలయం,అయ్యప్ప స్వామి ఆలయాలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోకులంలోని శ్రీకృష్ణుని విగ్రహం వద్ద అర్చకులు మార్తి రఘురామకృష్ణశాస్త్రి ఆధ్వర్యంలో గోపూజ ,కృష్ణాష్టమివేడుకలనుఘనంగానిర్వహించి కృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు వివ రించారు.ఆలయానికి వచ్చినభక్తులకు అన్నప్రసాదవితరణ చేశారు.అదేవిధంగా ఆలయ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన కుంటముక్కల సురేష్ ప్రశాంతి దంపతులు వారి కుమారుడు జోషిత్ రాముజన్మదినసందర్భంగా భక్తులకు అన్నదానంనిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సూప ర్నెంటెడ్ విజయకుమారి,సీనియర్ అసి స్టెంట్ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేదపండితులువిజయకృష్ణ ,సాయి అభిలాష్ శర్మ,ముఖ్య అర్చకులు ఎం వెంకటరమణ,మురళీమోహన్ శర్మ, రామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# మండలంలో అర్ధరాత్రి కుంభవృష్టి పొంగిన వాగులు

- **స్తంభించిన జన జీవనం, అనేక గ్రామాలకు రాకపోకలు బంద్**
- **సహాయ చర్యల్లో ఎస్సై బాదావత్ రవి, పోలీస్ సిబ్బంది**





**జూలురుపాడు, ఆగస్ట్ 16 (నవభూమి ప్రతినిధి)** శనివారం తెలతెలవారుతూనే మండల పరిధిలోని అనేక వాగులు వంకలు పొంగిపొర్లి జనజీవనం అస్తవ్యస్తమైంది.శుక్రవారం అర్ధ రాత్రి కురిసిన కుంభ వృష్టితో అలుగువాగు, తుమ్మలవాగు,పెద్దవాగు ఎదళ్లవాగు,ఎర్ర చెరువు పోసి కాకర్ల అనంతారం, గుండ్ల రేవు అన్నారుపాడు, జూలురుపాడు జడల చింత, బేతాళ పాడు పడమట నర్సాపురం, మాచినపేట వాగొడ్డు తండా ల మధ్య రాక పోకలు బంద్ అయ్యాయి. అనంతరం కొద్దిసేపటి తర్వాత రాక పోకలు పునరుద్ధరణ అయ్యాయి. పోటెత్తిన వాగుల వద్ద మండల అధికార యంత్రాంగం తెల్లవారుజామునుంచే ముందుస్తు చర్యలు తీసుకున్నది. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి,సిబ్బందితో స్వయంగా పర్యవేక్షించారు. ఎంపీడీవో తాళ్లూరి రవి ఆధ్వర్యంలో ఎంపీఓ తులసీరామ్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీల కార్యదర్శులను అప్రమత్తం చేశారు. వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు ఎవరు వాగును దాటే ప్రయత్నం చేయవద్దని, ఇంకా రెండు రోజులు భద్రాద్రి జిల్లా రెడ్ అలెర్ట్ లో ఉందని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు నీటి వనరుల చెంతకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జిల్లాస్థాయి జట్లు



**కొత్తగూడెం ఆగస్టు 16 నవభూమి ప్రతినిధి:** కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో శనివారం జరిగిన వాలీబాల్ ఎంపికలలో బాలురు మరియు బాలికల అండర్ 15 ఏళ్ల గ్రూప్ జట్లను ఎంపిక చేశారు. ఈ జట్లు ఈనెల 18 మరియు 19న సరూర్ నగర్ టహైదరాబాద్ ఊలో జరుగు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎంపికల కోసం వెళతారు. అక్కడ ఎంపికలు ముగిసిన పిదప అదే తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టును రాష్ట్రం తరఫున దేశస్థాయిలో ఆడుట కొరకు పూణే పంపడం జరుగుతుందని అదేవిధంగా పూణేలో ఇండియా తరుపున ఆడే జట్టును సెలెక్ట్ చేసి చైనాలో జరిగే అండర్ 15 ప్రపంచస్థాయి బాల బాలికల వాలీబాల్ టోర్నమెంట్కు పంపుతామని జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ తెలియజేశారు. శనివారం జరిగిన కిన్నెరసాని జిల్లా స్థాయి జట్ల ఎంపికలలో వ్యాయామ ఉపాధ్యాయులు యనమదల వేణుగోపాల్, కొమరం వెంకటనారాయణ, కవిత, కృష్ణ, సుబ్రమణ్యం శ్రీనివాసరావు, సుజాత, సీత తదితరులు పాల్గొన్నారు భద్రాద్రి కొత్తగూడెం నుండి ఎంపికైన జిల్లా స్థాయి జట్ల వివరాలు.

బాలికలు: 1.ఎస్.నందమ్మ, 2. వర్షిత, 3. మస్రేక, 4. ప్రసన్న, 5. శ్రీలక్ష్మి, 6. లాస్య భారతి, 7. మేఘహర్ష, 8. నందు, స్టాండ్ బై: 1. వైశాలి, 2.జనన్యశ్రీ, బాలురు: 1. బుర్ర లోకేష్, 2. విష్ణువర్ధన్, 3. రిషి వర్మ, 4. రాజు, 5. వెంకన్న బాబు, 6. వినయ్ కుమార్, 7. లోకేష్, 8. సందీప్

స్టాండ్ బై.1. సంతోష్, 2. హర్షవర్ధన్